బయ్యారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట పడిగాపులు కాస్తున్న ప్రజలు

ఇవేం తిప్పలు!

- గృహజ్యోతి కోసం ప్రజల ఆరాటం
- ప్రజాపాలనలో దరఖాస్తు ఇచ్చినా దక్కని అర్హత
- ఆన్‌లైన్ కోసం ఎంపీడీవో కార్యాలయం వద్ద పడిగాపులు
- ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలని ఆందోళన

బయ్యారం, మార్చి 11 : గృహజ్యోతి పథకం కోసం అప్పుడే ప్రజల్లో ఆందోళన మొదలైంది. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నా తమకు జీరో బిల్లు రావడం లేదని, గ్యాస్ సబ్సిడీ అందడం లేదని వాపోతున్నారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో పాటు అన్ని అర్హతలున్నా తమకు గ్యారెంటీలు అందడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొందరికి జీరో బిల్లులు వచ్చి, మరికొందరికి రాకపోవడంతో తమను అనర్హులుగా గుర్తించారేమోనని ఆవేదన పడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది. మండలకేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హుల నుంచి ఆధార్, రేషన్ కార్డుతో కరెంట్ బిల్లులు, గ్యాస్ సబ్సిడీని ఆన్‌లైన్ చేస్తున్నారు. కాగా, బయ్యారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ వద్ద సోమవారం ఏజెన్సీ గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆన్‌లైన్ చేసుకునేందుకు గంటల తరబడి లైన్‌లో నిలబడి ఇబ్బందిపడ్డారు. వివరాలు ఆన్‌లైన్ నమోదు చేసిన తర్వాత దరఖాస్తు దారుడి సెల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. అది ఎంటర్ చేస్తేనే ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ క్రమంలోనే ఆధార్ కార్డుకు ఫోన్ నంబర్ లింక్ కాకపోవడం, ఓటీపీ రాకపోవడం వంటి కారణాలతో ఆన్‌లైన్ ప్రక్రియ జాప్యమవుతున్నది. దీంతో పలు ఏజెన్సీ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ఎండలోనే కార్యాలయం వద్ద తీవ్ర అవస్థలు పడ్డారు. మళ్లీ మండల కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు వచ్చాయని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో భాగంగా బయ్యారం మండలంలో 29 గ్రామాలకు చెందిన 15,776మంది దరఖాస్తు చేసుకోగా, కేవలం 5,954 మందికి మాత్రమే 200 యూనిట్ల ఉచిత కరెంట్ (జీరో బిల్‌కు) అర్హులుగా విద్యుత్ శాఖకు జాబితా అందజేసింది. వారికి మాత్రమే జీరో బిల్లు వర్తించడంతో మిగతా వారు ఆందోళన చెందుతున్నారు.

ఒకటి రెండు రోజుల్లో సాగునీరు అందిస్తాం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, మార్చి 11: రైతుల పంటలను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నాం.., ప్రతి రోజూ ఉన్నతాధికారులతో సాగు నీరుపై చర్చిస్తున్నామని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరడంతో సానుకూలంగా స్పందించి, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కొంత మంది కావాలనే వారి రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాపోయారు. ఒకటి రెండు రోజుల్లో సాగు నీరు అందిస్తామని తెలుసుకుని వారి స్వలాభం కోసం ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారని అన్నారు. కచ్చితంగా రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని కోరారు.

మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ఘనంగా గంగభవాని విగ్రహ ప్రతిష్ఠ

పూజల్లో పాల్గొన్న నరేశ్‌రెడ్డి, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

మరిపెడ, మార్చి 11 : మండలంలోని పురుషోత్తమాయగూడెం ఆకేరువాగు వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి తన సొంత ఖర్చులతో నిర్మించిన గంగభవాని ఆలయంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నేత్ర పర్వంగా నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్ నూకల అభినవ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి, ఒంటికొమ్ము యుగేంధర్ రెడ్డి, రఘు వీరరెడ్డి, షేక్ అప్జల్, తాజొద్దీన్, లక్ష్మీనారాయణ, నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

★GNM నర్సులు, మెడికల్ షాప్ సేల్స్‌మెన్స్ మరియు Lab-టెక్నిషియన్స్ అనుభవం గలవారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM.
NTW-0362

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ, మాకు డెవలప్‌మెంట్ ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి. సంప్ర: 9394326111, 7981174745.
NTW-323025

పాసుపోర్టు పోయినది

★చల్లా చిరుదీప్‌రెడ్డి, S/o. శ్రీనివాస్ రెడ్డి, R/o. జనగామ, జిల్లా: జనగామ, నా ఒరిజినల్ పాసుపోర్టు నెం. H2027368 గలది. బ్యాగ్‌లో పెట్టుకొని జనగామ బస్టాండ్ నుండి మా ఇంటికి వెలుతుండగా పోయినది. దొరికినవారు సంప్ర: 9849823450.
NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

- ప్రజలకు మనమే జవాబుదారులం
- మోసపోయామని ప్రజలకు వందరోజుల్లోనే అర్థమైంది..
- ఎంపీ మాలోత్ కవిత
- విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, వేదికపై ఎంపీ కవిత, జడ్పీ చైర్‌పర్సన్ బిందు, మాజీ ఎమ్మెల్యే రెడ్యా, ప్రజాప్రతినిధులు, నాయకులు

మీ ఆడబిడ్డను.. ఆశీర్వదించండి..

కురవి, మార్చి 11 : మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి.. మీ ప్రశ్నించే గొంతుకనవుతానని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత అన్నారు. మండల కేంద్రంలోని ఓం ఫంక్షన్ హాల్‌లో మండల అధ్యక్షుడు తోట లాలయ్య అధ్యక్షతన సోమవారం ఉమ్మడి మండల ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌లతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అంటేనే కేసీఆర్.., కేసీఆర్ అంటేనే సబ్బండ వర్గాల ప్రజలు.. ఈ అనుబంధాన్ని ఎవరూ చెరపలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే తెలంగాణ ప్రజలకు మోసపోయామని అర్థమైందన్నారు. కార్యకర్తలు అధైర్యపడొద్దని, ఎల్లవేళలా తాము అండగా ఉంటామన్నారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నిజస్వరూపం మరో రెండుమూడు రోజుల్లోనే బట్టబయలవుతుందన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ.. ఢిల్లీ కబంధ హస్తాల నుంచి తెలంగాణను కాపాడుకుందామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును చూపి రైతుల పొట్టగొట్టాలని చూస్తున్నాడన్నారు. పొరబాటు జరిగితే సరిదిద్దుకోవాలి కానీ, అసలు ప్రాజెక్టు వద్దు..రైతులు ఎటుపోతే నాకేంటనడం సమంజసం కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. ఆరు పర్యాయాలు తనను గెలిపించిన డోర్నకల్ ప్రజలకే తన జీవితం అంకితమన్నారు. గత ఎన్నికల్లో పొరబాట్లు చేశానని, కార్యకర్తలు, ప్రజలను కాదని నాయకుల చుట్టూ తిరిగితే ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే మన తరపున.., మన ఇంటి బిడ్డ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ బిందు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, గుగులోత్ శ్రీరాం నాయక్, ఎంపీపీ గుగులోత్ పద్మావతి, వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య, బజ్జూరి పిచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, దొడ్డ గోవర్ధన్ రెడ్డి, బోడ శ్రీను, దేవేందర్, నూతక్కి నర్సింహారావు, సంగెం భరత్, హర్షిత్, రాజూనాయక్, తోట రమేశ్, పెద్ది వెంకన్న, గుండోజు శ్రీనివాస్, రామచంద్రయ్య, గణేశ్, యతిరాజ్, రామన్న, నామసైదులు, వెంకన్న, చంటిరాజు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన కార్యకర్తలు

మృతుడి కుటుంబానికి పరామర్శ

గార్ల, : మండలంలోని పోచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు లింగాల సూరయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీ మాలోత్ కవిత సోమవారం దశదిన కర్మకు హాజరై ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పానుగటి రాధాకృష్ణ, బుడిగ మురళి, ఖధీర్, నాగేశ్వర రావు, లింగాల ఉమేశ్ పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై ఇంటింటా సర్వే

తొర్రూరు, మార్చి 11: కుష్ఠు వ్యాధి గ్రస్థులను గుర్తించేందుకు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమవారం నుంచి ఈ నెల 24 వరకు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. తొర్రూరు డివిజన్ సుమారు 77,394 కుటుంబాలు ఉండగా సర్వే కోసం 270 బృందాలు, 25 మంది సూపర్‌వైజర్‌లను ఏర్పాటు చేశామన్నారు. డివిజన్ పరిధిలో 40మంది వ్యాధిగ్రస్తులు మందులు వాడుతున్నారన్నారు. ఒకరి నుంచి మరొకరికి గాలి ద్వారా (తుంపుర్లు) ఈ వ్యాధి సోకుతుందని, ప్రాథమిక దశలో గుర్తించి సకాలంలో మందులు వాడితే నూరు శాతం నివారించే అవకాశం ఉంటుందన్నారు. వ్యాధి సోకిన 3 నుంచి 8 సంవత్సరాల తర్వాత లక్షణాలు కనిపిస్తాయని, చికిత్స అందకపోవడంతో అంగవైకల్యం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం ఉచితంగా 12 నెలలకు సరిపడా ప్రభుత్వ వైద్యశాలల్లో మందులు అందజేస్తుందన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

కొత్తగూడ, మార్చి 11 : చట్టాలపై అవగాహన లేకపోవడంతోనే నేర చరిత్ర పెరుగుతున్నదని, అందుకే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని కొత్తగూడ ఎస్సై దిలీప్ అన్నారు. విద్యార్థుల క్షేత్ర పర్యటనలో భాగంగా దొరవారివేంపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ విద్యార్థులను హెచ్ఎం సువర్ణపాక కృష్ణ తన సొంత ఖర్చుతో కొత్తగూడ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటి నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ముందుండేది పోలీసులేనని, మానవతత్వానికి మరో రూపమే పోలీసులేనన్నారు.

జీపీ భవన నిర్మాణానికి ఎంపీడీవో భూమి పూజ

పెద్దవంగర, మార్చి11 : మండలంలోని చిన్నవంగర గ్రామ పంచాయతీ నూతన జీపీ నిర్మాణానికి ఎంపీడీవో వేణుమాధవ్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పనులను ప్రారంభించామన్నారు. పీఆర్ ఏఈ దయాకర్, ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గీత, నాయకులు రామ, వెంకన్న, పాల్గొన్నారు.

కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభిస్తున్న ఎంపీడీవో వేణుమాధవ్

నీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, మార్చి 11 : వేసవిలో ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీందర్‌యాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ప్రతి వార్డుకు తాగునీటిని అందించాలని సూచించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఈ ఉపేందర్, బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ జనార్దన్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ లక్ష్మారెడ్డి, సీపీఎం ఫ్లోర్ లీడర్ సోమయ్య, సీపీఐ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథిరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి

తొర్రూరు, మార్చి 11 : గ్రామ పంచాయతీ కార్మికుల హక్కులను హరించే మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి, పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులకు ఐదు నెలల నుంచి వేతనాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ జమ్మల శ్రీనివాస్, జీపీ వర్కర్స్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గూడెల్లి ఉప్పలయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్, నాయకులు బసవ రామచందర్, బానోతు లక్ష్మణ్, గార ఉపేందర్, సోమారపు వెంకన్న, పంతం యాదగిరి, నియోజకవర్గంలోని మండలాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నేడు విస్తృతస్థాయి సమావేశం

డోర్నకల్, మార్చి 11 : డోర్నకల్ పట్టణంలోని జైన్ భవన్‌లో మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటలకు బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు నున్న రమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరు కానున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గూడూరు, మార్చి11 : అయోధ్యపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ అమ్ములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయోధ్యపురంలో ఏబీ కేబుల్ డ్యామేజ్, మిడిల్ పోల్స్ పని ఉన్నందున సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 5గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగాదారులు సహకరించాలని కోరారు.

సాంకేతిక లోపంతో నిలిచిన ఇంటర్‌సిటీ

డోర్నకల్, మార్చి 11 : సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో సోమవారం డోర్నకల్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. మొదటి గార్ల రైల్వే స్టేషన్‌లో 30 నిమిషాలు రైలు నిలిచిపోయింది. అక్కడి నుంచి డోర్నకల్ రైల్వే స్టేషన్‌కు వచ్చిన తర్వాత 20 నిమిషాల పాటు నిలిపివేసి మరమ్మతులు చేసి పంపించారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

నర్సింహులపేట, మార్చి 11: ఈ నెల 8 నుంచి 10 వరకు జరిగిన ఉమ్మడి వరంగల్, నలగొండ, ఖమ్మం జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. మొదటి బహుమతి రూ.40,000 సూర్యాపేట జిల్లా నూతనకల్, రెండో బహుమతి రూ.30,000 సూర్యాపేట జిల్లా ఎర్రబాడు, మూడో బహుమతి రూ.20,000 మహబూబాబాద్ గురిమిల్ల, నాలుగో బహుమతి రూ.15,000 ఖమ్మం జిల్లా చెరువుమదారం, ఐదో బహుమతి రూ.8,000 భూపాలపల్లి, ఆరో బహుమతి రూ.5000 మహబూబాబాద్ జిల్లా ఆలేరు జట్లు గెలుపొందాయి. అనంతరం సీనియర్ కబడ్డీ క్రీడాకారులను సన్మానించారు.

కవితా పఠనం చేస్తున్న యాకమ్మ

ఢిల్లీ ఫెస్టివల్ ఉత్సవ్‌లో యాకమ్మ

మహబూబాబాద్ రూరల్, మార్చి 11 : కేంద్ర సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో కవులు, రచయితల కోసం సోమవారం ఢిల్లీలో 'ప్రతిష్టాత్మక 'ఫెస్టివల్ ఉత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన తెలుగు ఉపాధ్యాయురాలు తాళ్లపల్లి యాకమ్మ ఈ ఉత్సవంలో పాల్గొని వెన్నెలగొడుగు, మౌనరాగం, తొలిపొద్దు కవితలను ఇంగ్లిశ్, తెలుగులో పఠనం చేశారు. యాకమ్మ ప్రతిభ గుర్తించి ఢిల్లీ సాహిత్య అకాడమి భద్రీనారాయణ్, సుబ్రమణ్యం, బైరప్పను అభినందించారు.

వైరల్ ఫీవర్‌తో మంచం పట్టిన ప్రజలు

పట్టించుకోని అధికారులు

గార్ల, మార్చి11: మండలంలోని చిన్నకిష్టాపురం, ఎస్టీ కాలనీ ప్రజలు వైరల్, విషజ్వరాలతో మంచం పట్టినా వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జీ సక్రు ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వాతావరణంలో మార్పుతో ఇంటికొకరు చొప్పున మంచం పట్టారని, వైద్యసిబ్బంది పట్టించుకోకపోవడంతో గ్రామాల ప్రజలు ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ వంటి పట్టణాల్లో వైద్యం చేయించుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరారు.

భయం లేకుండా పరీక్ష రాయాలి

నర్సింహులపేట, మార్చి 11: భయం లేకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని నర్సింహులపేట గ్రామానికి చెందిన ఎనగండ్ల కృష్ణారెడ్డి కొరారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీవీబీ పాఠశాలలో విద్యార్థినులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న, బండి రమేశ్, భిక్షం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్న కృష్ణారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న భరత్‌కుమార్‌రెడ్డి

హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్

గూడూరు, మార్చి11 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అలవిగాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఊసేలేదని, చాలామందికి గ్యాస్ సబ్సిడీ రావడంలేదన్నారు. ప్రభుత్వ మోసాలను రైతులు, మహిళలు గమనించాలన్నారు. ఒక్క పథకం కూడా సంపూర్ణంగా అమలు కావడంలేదని అన్నారు. మండలానికి చెందిన కొంతమంది నాయకులు కాంగ్రెస్‌లోకి వెళ్తున్నట్లు తమకు సమాచారం ఉందని, అలా వెళ్లొద్దని, అందరం కలిసి పనిచేద్దామన్నారు. ఈనెల 13 గూడూరులోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్‌రావు, ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, ఎంపీటీసీ బోడ కిషన్, సోము, వేణుమాధవ్‌రెడ్డి, రహీం, కఠార్‌సింగ్, యశ్‌పాల్‌రెడ్డి, వెంకన్న, హరి, అశోక్, అహ్మద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న యూనియన్ నాయకులు

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 11 : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న జీపీ సిబ్బంది వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్‌కు ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అర్హత ఆధారంగా జీపీ కార్మికులను పర్మినెంట్ చేసి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్, సోమనర్సయ్య, రవి యాకయ్య, భిక్షం, రామ తదితరులు పాల్గొన్నారు.

- హంస వాహనంపై అమ్మవారితో విహరించిన కల్యాణ వీరభద్రుడు
- ఆకట్టుకున్న పార్శిగుట్ట చావా ప్రభలు
- గంగమ్మకు ప్రత్యేక అభిషేకాలు

కనులపండువగా తెప్పోత్సవం

కురవి, మార్చి 11 : భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు 16 రోజులపాటు ప్రతిరోజు ప్రత్యేకమే. అంకురార్పణ మొదలు ఐదో రోజు సోమవారం రాత్రి కురవి పెద్దచెరువు వద్ద హంస వాహనంపై స్వామివారు, అమ్మవారు సేదతీరే తంతు చూడడానికి రెండు కళ్లుసరిపోలేదు. ఉత్సవమూర్తులను ప్రత్యేక శావలో ఉంచి ఆలయం నుంచి పెద్దచెరువు వరకు ఊరేగింపుగా వెళ్లారు. వేదపండితులు బాలకృష్ణ, శ్రీకాంత్, ఆలయ పూజారులు పెనుగొండ అనిల్, రెడ్యాల శ్రీనివాస్, టీ విజయ్, తేజ, పుణ్యమూర్తి, విజయ్, అభిలాశ్, రమేశ్, శివ, షణ్ముఖ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జిల్లచెరువు నుంచి తీసుకొచ్చిన హంస వాహనం తెప్పను పూలతో అందంగా అలంకరించారు. పూజల అనంతరం హంసవాహనంపై స్వామివారిని, అమ్మవారిని అధిష్టించారు. గణపతిపూజ, శుద్ధిపూజ తర్వాత తొలి హరతితో తెప్పోత్సవం మొదలైంది. అందమైన హంసవాహనంలో భద్రకాళీ అమ్మవారితో కల్యాణ వీరభద్రుడు పెద్దచెరువులో విహరించారు. తెప్పోత్సవం చూసేందుకు భక్తజనం తండోపతండాలుగా వచ్చారు. చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన లైటింగ్, డీజే సౌండ్స్, పటాకుల శబ్దాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, ధర్మక